జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | గురువారం 6 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 185 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 । సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 । చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## వ్యవసాయ కుంటలతో

# రైతులకు బహుళ ప్రయోజనాలు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పోతంగల్ ఖుర్దు గ్రామంలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన వ్యవసాయ పంట కుంటను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట కుంట ద్వారా బహుళ ప్రయోజనాలు పొందుతున్న రైతు ప్రతాప్ రెడ్డిని అభినందించి సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ పంట కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని సంరక్షించడంతో పాటు ఎండాకాలంలో సాగునీటిగా వినియోగించుకోవచ్చని తెలిపారు. పంట కుంటల ద్వారా చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంతో పరిసర ప్రాంతాల్లోని బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నీటి సంరక్షణ, మచ్యా సంపద, భూగర్భ జలాల పెంపు వంటి అనేక ప్రయోజనాలతో రైతుల ఆదాయం పెరిగి సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని వివరించారు.

జిల్లాలోని రైతులందరూ తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ వ్యవసాయ భూముల్లో పంట కుంటలను నిర్మించుకుని బహుళ ప్రయోజనాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్. డి ఆర్ డి ఏ దామోదర్ రెడ్డి. ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి అభివృద్ధికి ప్రతీక

### కామారెడ్డి జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

### మంత్రి సీతక్కకు ఘన సన్మానం



**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి అభివృద్ధికి భారీ నిధులు సాధించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అహర్నిశలు శ్రమించి పలు శాఖల ద్వారా కోట్లాది రూపాయల నిధుల మంజూరు.మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘన సన్మానం -- ఆర్‌డబీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులతో సమన్వయం చేసి కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులను సాధిస్తున్నారు. నిరంతర కృషి ఫలితంగానే కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో - మిగతా4లో

## భూ రీసర్వే ప్రక్రియను

## పారదర్శకంగా, వేగవంతంగా

# పూర్తి చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భూములపై రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడంతో పాటు భూ వివాదాల పరిష్కారానికి రీసర్వే ప్రక్రియ ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. బుధవారం గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ - మిగతా4లో

## భూరీసర్వే ప్రక్రియను పారదర్శకంగా,

# వేగవంతంగా పూర్తి చేయాలి

**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా మరియు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. - మిగతా5లో



# ఫామ్‌పాండ్‌తో చేపల పెంపకం.. రైతుకు అదనపు ఆదాయం

బాల్కొండలో రైతు నరేశ్ నమూనా వ్యవసాయాన్ని పరిశీలించిన డీఆర్డీఓ సాయన్న



**బాల్కొండ(ప్రజాజ్యోతి)ఆగస్టు5** ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన ఫామ్‌పాండ్‌ను సద్వినియోగం చేసుకుని చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్న బాల్కొండ మండల కేంద్రానికి చెందిన రైతు నానం నరేశ్ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ప్రాజెక్టు డైరెక్టర్ సాయన్న బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తక్కువ భూమిలోనూ వినూత్న పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. ఫామ్‌పాండ్‌లను చేపల పెంపకానికి వినియోగించుకోవడం రైతులకు ఆర్థికంగా లాభదాయకమని తెలిపారు. ఈ నమూనా సాగు విధానాన్ని పరిశీలించేందుకు సిరికొండ మండలానికి చెందిన రైతులు కూడా పర్యటనకు వచ్చారు. అయన వెంట ఈ కార్యక్రమంలో ఏపీడీలు గంగమోహన్,ఓంపాల్,ప్లాంటేషన్ మేనేజర్ కపిల్,ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి,ఎంపీవో గంగామోహన్,ఏపీవో ఇందిరా, స్థానిక సర్పంచ్ గాండ్ల రాజేష్ పంచాయతీ కార్యదర్శి, మోహన్ టీఏ రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, డిసిసి కార్యదర్శి యూనుస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, నాయకులు కుందారం శ్రీనివాస్, రైతు స్నానం నరేష్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు



**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 05** ఆషాఢమాసం బోనాల పండుగ సంబురాల్లో సందర్భంగా బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో అత్యంత వైభవంగా బోనాల పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మవార్లకు పూజలను నిర్వహించి బోనాలను బాల్కొండ లోని ప్రధాన విధులగుండ ఊరేగించారు. గ్రామంలోని పెద్దపోచమ్మ, మహాలక్ష్మి, ఐదు చేతుల పోచమ్మ,నల్ల పోచమ్మ, పెద్దమ్మ దేవాలయాలకు వెళ్లి పలు రకాల నైవేద్యాలను సమర్పించారు. విద్యార్థులు చేసిన పోతురాజుల విన్యాసం అతిథులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వ వార్, ఆకుల లక్ష్మణ్,ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్,ఉపాధ్యబృందం పాల్గొన్నారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఏ.సీ.పి. వెంకటేశ్వర్ రెడ్డి,ఎస్సై, సువాసిని వెల్లడి



**మెండోరా, (ప్రజా జ్యోతి) ఆగస్టు05** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పోచంపాడు లో గల రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ లో ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం, మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ సిబ్బంది,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది,ఇట్టి కార్యక్రమంలో ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి, మెండోరా ఎస్సై,సుహాసిని పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని , సైబర్ క్రైమ్ జరిగే విధానాలు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఈ కార్యక్రమంలో తెలిపారు.

# మన ఊరు-మన భద్రత కార్యక్రమంలో మత్తు పదార్థాల అవగాహన సదస్సు



**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 05** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ యందు మన ఊరు-మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ ఎస్సై శైలేందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గంలో ఉంటూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగినది. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎక్కువగా ఉన్నందున చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీూా ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళి అధ్యాపకులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నాయకుడు సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ.



**ముప్కాల్, ( ప్రజాజోతి ), ఆగస్టు 5** ఎండ, వానతో సంబంధం లేకుండా గ్రామ సేవలో నిమగ్నమైన వారికి అండగా నిలిచేందుకు నాయకుడు సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఆశ వర్కర్లలికు ఫౌండేషన్ తరపున ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ. రాత్రింబవళ్లు గ్రామాభివృద్ధికి, పారిశుద్ధ్యానికి శ్రమిస్తున్న కార్మికులకు మా వంతు సహాయంగా ఈ గొడుగులను అందజేస్తున్నాము. సమాజ సేవలో ముందుండే వారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు సమయానికి ఎంతో ఉపయోగపడే గొడుగులను ఉచితంగా అందజేసినందుకు లిపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేంపల్లిలో ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలు ఘనంగా.



**ముప్కాల్, ( ప్రజాజోతి ), ఆగస్టు 5** గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రపంచ తల్లీ పాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాధవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అవగాహన కార్యక్రమంలో ప్రతి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లి పాలు, ముర్రు పాలు మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే అరగంటలోపు తల్లి పాలు ఇవ్వడం వల్ల పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి లత, వార్డ్ సభ్యుడు సంగెం శేఖర్, ఆరోగ్య సిబ్బంది విమల, అంగన్ వాడి టీచర్లు భాగ్యం, సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ జగదీశ్, మహిళ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం..

**బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్.**



**కోటగిరి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి:** కోటగిరి మండలంలోకి లింగాపూర్ గ్రామానికి చెందిన నిరడి సుజాత కూతురు సావిత్రి అనే 16 సంవత్సరాల అమ్మాయి మంగళవారం అనారోగ్యం తో మరణించడం జరిగింది, వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసు కున్న బాన్సువాడ బీజేపీ నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో కోటగిరి బీజేపీ మండల అధ్యక్షులు ఏముల నవీన్, బీజేపీ బూత్ అధ్యక్షులు,గంజిగావ్ శేఖర్ ,గ్రామ పెద్దలు శివనంద్, బుమయ్య,గంగారాం, అనిల్, నిరడి సంతోష్,, విట్టల్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చెయ్యాలి.

**బీజేపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి.**



**రెంజల్,ఆగస్టు 05 (ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫిరోజ్‌పై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, సత్యలను వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకం నిధుల వినియోగం, వొకేషనల్ కోర్సుల నిధులు, ఉపాధ్యాయుల నుంచి వసూళ్లు, హాజరు రిజిస్టర్ల నిర్వహణ, తదితర అంశాలపై పలు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ ఆరోపణలపై విచారణ జరిపి, అక్రమాలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ప్రభుత్వం నాలుగు రోజుల్లోపు స్పందించి చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాందకట్ల శ్రీధర్, పిల్లి శ్రీకాంత్, కూరెళ్ల శ్రీధర్, మేక సంతోష్, చుక్క రాజు గౌడ్,అజయ్, గాండ్ల ప్రసాద్,రాజు,సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# దామర చెరువు తూము మరమ్మత్తులు చేయడానికి చెరువ నీటిని విడుదల



**కోటగిరి, ఆగస్టు 5, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని దామరచెరువు తూము షట్టర్ మరమ్మత్తుల నిర్లక్ష్యంపై బి ఆర్ ఎస్ పార్టీ నేతల మండిపాటు చెరువు తూమును రైతులతో కలిసి పరిశీలించి తక్షణమే తూమును పైకి లేపి మరమ్మతులు చేయాలని నీటిని విడుదల చేయాలని పార్టీ మండల నాయకులు తెల్ల రవికుమార్ డిమాండ్ చేశారు. వర్షాకాలానికి ముందే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద ఇరిగేషన్ అధికారులు మరమ్మతులు చేయాల్సి ఉన్న నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు అలాగే చెరువు కట్ట బలహీనంగా మారిందని పూర్తిస్థాయిలో నిండితే తెగిపోయే ప్రమాదం ఉందని తక్షణమే మొరం వేయించాలని డిమాండ్ చేశారు ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే ఇరిగేషన్ శాఖ ఈ ఎన్ సి కు జిల్లా కలెక్టర్కు ఇరిగేషన్ ఎస్సి కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మోరే కిషన్ నజీర్ వడ్ల ఉమాకాంత్, ఆయకట్టు రైతులు వడ్ల శ్యాంసుందర్, గంగాధర్, భీమ్రావు, రాములు, తదితరులు పాల్గొన్నారు

# ఇందల్వాయిలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మోతిలాల్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) ఆగస్ట్. 5** ఇందల్వాయి మండల కేంద్రంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మోతిలాల్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల అధ్యక్షుడు చింతల కిషన్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని అన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి, అలాగే మండల అధ్యక్షుడు చింతల కిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్టీ సెల్‌ను మరింత చురుకుగా పనిచేసేలా కృషి చేస్తానని మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# దొనకల్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా కే. రాజన్న ఎంపిక





**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి ) ఆగస్టు 5:** ఇందల్వాయి మండల కేంద్రంలోని దొనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కే. రాజన్నను నియమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల కిషన్ చేతుల మీదుగా రాజన్నకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతల కిషన్ మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ సహకారంతో కే. రాజన్నను గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కే. రాజన్న మాట్లాడుతూ, తనపై కాంగ్రెస్ పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని పేద, నిరుపేదలతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని కే. రాజన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

# డీబీ తండాలో అటవీ భూమి ఆక్రమణ దున్నుతున్న ట్రాక్టర్లు స్వాధీనం, పలువురి అరెస్టు

**ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ పరిధిలోని**




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** ధర్పల్లి, ఆగస్టు 5: ధర్పల్లి మండలంలోని డీబీ తండాలో అటవీ శాఖ భూమిని అక్రమంగా దున్నుతున్న కొందరు వ్యక్తులను అటవీ శాఖ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని నోటికి వచ్చినట్లు దూషిస్తూ, వారిపై తిరగబడినట్లు సమాచారం. ఈ ఘటనపై అటవీ శాఖ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా దున్నుతున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఈ ఘటనలో సంబంధిత వ్యక్తులను భూక్య సిసిందర్ తండ్రి పేరు సుక్య. గణేష్ తండ్రి పేరు వసియా. భిక్య తండ్రి పేరు బుపియ. సకరం తండ్రి పేరు చందులాల్. విసియా తండ్రి పేరు దారియ. సుక్య తండ్రి పేరు దిప్య. అనిల్ తండ్రి పేరు సక్రం. లను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అటవీ భూములపై ఎలాంటి అక్రమ కార్యకలాపాలను సహించబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు.5.** బోధన్ ఆగస్టు 10 జైలు భరోకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులుజేశంకర్ గౌడ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకటేష్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ద వెంకట రాములు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రచార యాత్రను బోధనలో ప్రారంభించడం జరిగింది ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు ముఖ్యంగా దేశ సంపాదన కొల్లగొడుతూ ఉందని అన్నారు దేశ సంపదను అంబానీ ఆదానీలకు దోచుపెడుతున్నారని అన్నారు. బొగ్గు గనులను, రైల్వేలను ఎల్ఐసి ని బ్యాంకులను ప్రభుత్వ రంగ సంస్థల్ని తమ అనుచరులకు దోచిపెడుతున్నారని విమర్శిం చారు అంతేకాకుండా చివరికి రాముడు గురించి గొప్పగా చెప్పుకునే బిజెపి నాయకులు రాముడి చెందాలని కూడా దోచుకుంటున్నారని విమర్శించారు వీరికి దేశం పట్ల భక్తి ప్రజల పట్ల విశ్వాసం నమ్మకం ఏమీ లేవని విమర్శిస్తున్నారు దేశానికి తిండి పెట్టే రైతన్నలను సైతం నిరంతరం మోసం చేస్తున్నారని విమర్శించారు వారు ఉపయోగించ చెరువులు మరియు పురుగు మందుల ధరలు సైతం విపరీతంగా పెంచడం జరిగిందని అన్నారు వ్యవసాయ కార్మికులకు పని దొరకథ గ్రామాలను సైతం విడిచిపెట్టి పట్టణాలకువలస పోయే దుస్థితి దాకరించిందని అన్నారు కావున ఈ సమస్యలన్నీ పరిష్కారం కొరకు ఆగస్టు 10 నాడు జరిగే జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాలించే నాయకులు ప్రజలమరియు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి లేదా జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కార్మిక వర్గమంతా ఒకే వేదికపై నిలబడి పోరాడాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటియు నాయకులు కుమారస్వామి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జంగం గంగాధర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల గోవర్ధన్ చీజాతీఃస జిల్లా కార్యదర్శి వేషాల గంగాధర్ రైతు సంఘం నాయకులు పత్రి ఎల్లయ్య డివైఎఫ్ఐ నాయకులు దాసి గోపి రైతు సంఘం నాయకులు ముత్తయ్య

# షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ పై అవగాహన సదస్సు

**ఐకార్ - నార్మ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో.**



**కోటగిరి/ పోతంగల్ ఆగస్టు 5, ప్రజా జ్యోతి.** పోతంగల్ మండలంలో తిరుమలాపూర్, దొమలేడ్గి గ్రామాల్లో ఐకార్ - నార్మ్ హైదరాబాద్ ఎస్సీ సబ్ ప్లాన్ అవగాహన ఏర్పాటు చేశారు. గ్రామాల్లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. బాలకృష్ణన్, చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ ఉత్పాదకత పెంపు కొరకు ఐకార్ బినార్మ్ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సూక్ష్మ వ్యవసాయ పరికరాలు, ఇతర వ్యవసాయ ఇన్పుట్లు అందజేయనున్నట్లు తెలిపారు. రైతులు తమకు అవసరమైన ఇన్పుట్లను తెలియజేయాలని సూచించారు. డా. నిర్మల, సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికత వినియోగం, పంటల దిగుబడి పెంపు, నీటి వినియోగ సామర్థ్యం, ఆదాయ వృద్ధికి సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి మురారి రైతుల అభిప్రాయాలను సేకరించి, గ్రామాల వారీగా అవసరమైన వ్యవసాయ ఇన్పుట్ల జాబితాను రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐ కార్- నార్మ్ శాస్త్రవేత్తలకు రైతులు తమ సమస్యలను వివరించగా, శాస్త్రవేత్తలు వాటికి తగిన సాంకేతిక సూచనలు అందించారు. రైతుల జీవనోపాధి మెరుగుదల, వ్యవసాయాభివృద్ధే ఎస్సీ సబ్ ప్లాన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఐ కార్ - నార్మ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం బాలకృష్ణన్ , డాక్టర్ నిర్మల , ఏవో టెక్ ఏవో టెక్నికల్ మురారి , దోమలేడిగి సర్పంచ్ కొదురు నీరజ, ఉపసర్పంచ్ ఏ దిగంబర్ ,తిరుమలపూర్ సర్పంచ్ బోయి సైదవ్వ ఉప సర్పంచ్ బి సంజీవ్, ఏక చక్ర పుర కిసాన్, ఎఫ్ బి ఓ బోధన్ డైరెక్టర్ దిలీప్ కుమార్, సీఈవో కూర్లేపు మహేందర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పనులకు ప్రభుత్వ ట్రాక్టర్ వినియోగం అవాస్తవం



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 5.** బోధన్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీలో కాంట్రాక్టర్ సెక్రెటరీ గారి పర్మిషన్ లేకుండా ట్రాక్టర్ తో ఇసుక తీసుకు వస్తున్నాడు అన్న సమాచారం అవస్తవమని తెలిసింది ఈ వార్త తప్పిదమైనటువంటి వార్త కాబట్టి ఈ వార్తకు కద స్పందన వచ్చింది గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు ఈ వార్త కు స్పందించి ఇది తప్పుడు వార్తని తెలియజేశారు కాబట్టి ఇది అవాస్తమైన వార్త సిద్ధాపూర్ గ్రామ ప్రజలు తెలిపారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**-- బిజెపి కౌన్సిలర్ లు**



**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలో వరదల కారణంగా కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మత్తులు చేయించాలని, భవిష్యత్తులో భారీ వర్షాలు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు కాకుండా, డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ పర్వతాలు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# సాలూరలో ఉచిత మెగా వైద్య శిబిరం...






**ప్రజా జ్యోతి.బోధన్ ఆగస్టు 05..** నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో నిజామాబాద్ మనోరమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు.స్త్రీల సంబంధిత వ్యాధులు,గుండె సంబంధిత సమస్యలు, నరాల,వెన్నుపూస,మెదడు సమస్యలు,కిడ్నీ సంబంధిత సమస్యలు(రాళ్లు),జనరల్ వ్యాధుల సమస్యలు, ఎముకలు,కీళ్ల సమస్యలు,పిల్లల సంబంధిత వ్యాధుల సమస్యల వైద్యులు వచ్చి పరీక్షలు చేశారు. వ్యాధుల పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్యులను గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య రవి శాలువాలతో ఘనంగా సన్మానించారు. శిబిరంలో 750 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి,వైద్య శిబిరం పర్యవేక్షకులు గైని రమేష్,సంబంధిత వ్యాధుల వైద్యులు,గ్రామ పెద్దలు ప్రకాష్,ప్రకాష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతర కృషి

**- బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి..**





**ప్రజా జ్యోతి. బోధన్ ఆగస్టు 05 :** రాష్ట్రంలో మహిళలను అన్ని రంగాల్లోనూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో నిలపడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆమె 'ఇందిరమ్మ చీరలను' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న మాటకు కట్టుబడి రేవంతన్న ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు తీయిస్తోందన్నారు. మహిళలను ప్రతి రంగంలోనూ ముందంజలో ఉంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తోందని కొనియాడారు. మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో విద్యార్థులకు జాతీయ జెండాల పంపిణీ



**ఎడపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" అభియాన్‌లో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో బుధవారం విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి విద్యార్థులకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని, యువతతో పాటు విద్యార్థులు దేశభక్తి భావనను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎడపల్లి సర్పంచ్, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు, హర్ ఘర్ తిరంగా అభియాన్ జిల్లా కన్వీనర్ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆమంద విజయ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్, జిల్లా నాయకులు కూరెళ్ల శ్రీధర్, పిల్లి శ్రీకాంత్, బీసీ మోర్చా జిల్లా నాయకుడు నాయిని లక్ష్మణ్ గౌడ్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, జనగాం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ శ్మశానవాటిక నిధులపై లోకాయుక్త విచారణ...





**ప్రజా జ్యోతిబోధన్ ఆగస్టు 05 :** బోధన్ పట్టణంలోని 16వ వార్డులో గల ఎస్.సి. శ్మశానవాటిక అభివృద్ధి నిధుల దుర్వినియోగం ఫిర్యాదుపై బుధవారం లోకాయుక్త డిప్యూటీ డైరెక్టర్ జైపాల్, అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. 2018లో స్మశాన వాటిక కొరకు కాంపౌండ్ వాల్ పేరిట రూ. 7.80 లక్షలు (రూ. 8 లక్షల మంజూరులో), 2023లో 'పట్టణ ప్రగతి' కింద మరుగుదొడ్ల కోసం కేటాయించిన రూ. 4.43 లక్షలు నిర్మాణ పనులు చేయకుండానే కాజేశారని మాజీ కౌన్సిలర్ టి.రాజ్ విట్టల్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, కమీషనర్ జాదవ్ కృష్ణ లతో కలిసి లోకాయుక్త డిప్యూటీ డైరెక్టర్ స్మశాన వాటికను సందర్శించారు. ఫిర్యాదు దారునితో, స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టింగ్ ఆఫీసర్ రమణ మూర్తి, మున్సిపల్ డిఈ యోగేష్, ఏఈ శ్రీనివాస్ లు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 05 :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఓ కళాశాల విద్యార్థులకు పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ శ్రీనివాస్ విచ్చేసి విద్యార్థుల కు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తమై సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, ఎస్ఐ హబీబ్, సైబర్ వారియర్ వినీత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి.



**ఎడపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండల కేంద్ర శివారులోని పెద్దచెరువులో ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రూర్ గ్రామానికి చెందిన ఐటీ గణేష్ (39) మంగళవారం తన బావ ఇంటికి ఎడపల్లి గ్రామానికి వచ్చాడు. సాయంత్రం కాలకృత్యాలకు వెళ్తున్నట్లు ఇంట్లో వారికి చెప్పి గ్రామ శివారులోని పెద్దచెరువు వద్దకు వెళ్లి కాలకృత్యాలు ముగించుకుని తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడడంతో నీట మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

మృతుడి భార్య ఐటీ రేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

# భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఆశిష్ సంగ్వాన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందాలు చేపడుతున్న భూముల కొలతల విధానం, భూ సరిహద్దుల నిర్ధారణ, పాత రికార్డుల పరిశీలన, సర్వే ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలను ఆయన పరిశీలించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. తమ భూములకు సంబంధించిన వివరాలు, సరిహద్దుల విషయంలో ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ రీసర్వే ద్వారా భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ అవుతాయని, భవిష్యత్తులో తలెత్తే భూ వివాదాలు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. రైతులకు తమ భూములపై ఖచ్చితమైన హక్కుల గుర్తింపు లభించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే బృందాలు బాధ్యతగా పనిచేసి నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి దశలోనూ పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు రీసర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ క్షేత్ర పరిశీలన కార్యక్రమంలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ), గాంధారి తహసీల్దార్, సర్వే బృంద సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భోజన విరామ సమయ ధర్నా



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** ఎల్ఐసి లో ఓ ఎఫ్ ఎస్ ద్వారా వాటాల విక్రయానికి వ్యతిరేకంగా బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఐసీఈయు కామారెడ్డి వారి ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ఓ ఫ్ ఎస్ పద్ధతి ద్వారా ఎల్ఐసి లో ప్రభుత్వం 6.5% వాటాల విక్రయాన్ని వ్యతిరేకిస్తూ, దీని వలన ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి లో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం పెరిగపోతుందని,దాని వలన పాలసీదారులకు రావలసిన లాభాలు మరియు ప్రయోజనాలు తగ్గిపోతాయని,అందుకు నిరసనగా ఐసీఈయూ కామారెడ్డి ఈ ప్రభుత్వ చర్యను ఖండిస్తూ ధర్నా చేయడం జరిగింది. అలాగే న్యూ లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎల్ఐసి లో వెంటనే క్లాస్-3 మరియు క్లాస్-4 రిక్రూట్మెంట్ కు నోటిఫికేషన్ జారీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసియు కామారెడ్డి సెక్రెటరీ నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ నర్సింలు, సునీల్, భరత్, సంజయ్, నైముద్దీన్, వెంకటరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు వైద్య శిబిరం
## -- డాక్టర్ ఎం.సురేష్



**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి గ్రామంలో సబ్‌సెంటర్ లో గర్భిణీలకు ప్రత్యేక గర్భధారణ వైద్య శిబిరం నిర్వహణ రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎం. సురేష్ ఆధ్వర్యంలో ఉప్పల్‌వాయి సబ్‌సెంటర్ గర్భిణీల కోసం ప్రత్యేక యాంటీ నాటల్ చెకప్ క్లినిక్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి,తల్లి మరియు గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. రక్తపోటు, బరువు, హిమోగ్లోబిన్, గర్భస్థ శిశువు ఎదుగుదల తదితర అంశాలను పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు మరియు చికిత్స అందించారు. అధిక ప్రమాద గర్భిణీలను ప్రత్యేకంగా పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి తగిన చికిత్స, మందులు అందించడంతో పాటు, అవసరమైన సూచనలు ఇచ్చారు.గర్భధారణ సమయంలో...

# తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ
## -- సూపర్వైజర్ జ్యోతి



**రామారెడ్డి,ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పలు సెంటర్ లలో తల్లిపాల వారోత్సవాలు, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాలు మండల సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు ఆహారంపై పోషకాల విలువల పై బాలింతలకు అంగన్వాడి టీచర్లు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, తల్లులు శిశువులకు సమృద్ధిగా పాలను అందించాలని తెలియజేశారు. బాలింతలు సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే శిశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా రోగనిధుల శక్తి తట్టుకునే విధంగా ఉంటారని తద్వారా వయసుకు తగ్గట్టుగా బరువును తగ్గట్టుగా ఎత్తు ఉంటారని బాలింతలకు వివరించారు. నూతనంగా అంగన్వాడి సెంటర్ కు వస్తున్న చిన్నారులకు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, ఇంద్ర, మంగమ్మ, అనసూయ, ఆయా సెంటర్ల హెల్పర్లు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన రమేశ్వర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

**గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించిన షబ్బీర్ అలీ**

**ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం -- నాయకులతో షబ్బీర్ అలీ**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయనను భిక్నూర్ మండలం రమేశ్వర్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సమగ్రంగా వివరించారు. తాగునీటి సరఫరాలో అంతరాయాలు, అంతర్గత సీసీ రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, విద్యుత్ సరఫరా సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు, గ్రామంలోని మురుగు కాలువల అభివృద్ధి, వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ నాయకుల వినతిని శ్రద్ధగా ఆలకించిన షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులను తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్న ఆయన, ప్రతి గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, డ్రైనేజీ, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను స్థానికంగానే పరిష్కరించే విధంగా అధికారులు స్పందించాలని సూచించారు. రమేశ్వర్‌పల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి, అర్హత మేరకు ప్రభుత్వ సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించిన షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ, ప్రభుత్వం గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్, శశికుమార్, కొండల్ రెడ్డి, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, సూర్యకాంత్ రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారు షబ్బీర్ అలీతో చర్చించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశం అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తోందని, రమేశ్వర్‌పల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి కూడా సానుకూల స్పందన లభించడం హర్షణీయమన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# బిక్నూర్‌లో సైబర్ నేరాలపై భారీ అవగాహన సదస్సు

**"ఏ పి కె ఫైళ్లకు దూరంగా ఉండండి.. ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు..**

**మోసపోతే గంటలోపు 1930కు కాల్ చేయండి"**

**జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కీలక సూచనలు**

**మాటలు, పాటలు, నాటికలతో ప్రజల్లో చైతన్యం నింపిన పోలీసు కళాబృందం**





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటేనే ఆర్థిక మోసాల బారిన పడకుండా ఉండగలరని కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బిక్నూర్‌లో బుధవారం నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి విస్తృతంగా ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగం పెరగడంతో పాటు సైబర్ నేరగాళ్లు కూడా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఞాఖ ఫైళ్లు, అనుమానాస్పద లింకులు, గుర్తు తెలియని యాప్‌లు, సోషల్ మీడియాలో వచ్చే ఆఫర్లు, బహుమతుల పేరుతో పంపే సందేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ఫైళ్లు ఓపెన్ చేస్తే మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.

బ్యాంకు అధికారులు, ఆర్‌బీఐ అధికారులు, ఆదాయపు పన్ను శాఖ అధికారులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్, బ్యాంకు ఖాతా వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు గానీ, బ్యాంకులు గానీ ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీలు అడగవని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే భయపడకుండా, ఆలస్యం చేయకుండా గంటలోపు జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే ఞఞఞ.ఎఎవవతీఎతీఱఎవ.స్త్రశీఐ.ఱఅ?? వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వివరించారు. త్వరగా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేయడానికి లేదా తిరిగి పొందడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తోందని, ప్రజలు కూడా సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసు కళాబృందం ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించింది. ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, శేషరావు, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటలు, నాటికల రూపంలో సైబర్ నేరగాళ్లు ఎలా మోసం చేస్తారో, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో సులభంగా అర్థమయ్యే విధంగా ప్రజలకు వివరించారు. వారి ప్రదర్శనలు సభికులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు సైబర్ భద్రతపై చైతన్యం కలిగించాయి. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ శ్రీ మధుసూదన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జె. నరేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. అనిల్, సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నరేష్, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రవీణ్, రోజా, గ్రంథాలయ చైర్మన్ శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి, బిక్నూర్ గ్రామ సర్పంచ్ బలియాల రేఖ--సుదర్శన్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, యువత, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో జిల్లా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలలో సైబర్ భద్రతపై మరింత అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ తమ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు, విద్యార్థులకు సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

"అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణకు ప్రధాన ఆయుధం" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి అభివృద్ధికి ప్రతీక



-మొదటిపేజీ తరువాయి

రూ.75.19 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో హామ్ ఏజెన్సీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఘనంగా సన్మానించి, కామారెడ్డి అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కామారెడ్డి నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి కోసం రూ.30 కోట్ల నిధులు మంజూరు చేసిన రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కూడా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ నిధులతో నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ...!

కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. త్వరలోనే ఎఫ్‌డీఏ నిధుల కింద రూ.25 కోట్లు, మరో రూ.20 కోట్లు, అలాగే సీఆర్ఆర్ నిధుల కింద అదనంగా రూ.32 కోట్లు కూడా మంజూరు కానున్నాయని వెల్లడించారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో కామారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారులు, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అహర్నిశలు శ్రమిస్తూ వివిధ శాఖల మంత్రులతో నిరంతరం సమన్వయం చేసి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయించడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభినందించారు.రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కామారెడ్డిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని షబ్బీర్ తెలిపారు.

# కామారెడ్డి పోలీసుల భారీ విజయం

**అంతర్రాష్ట్ర నేర ముఠా అరెస్ట్ -- ఐదుగురు నిందితులు**
**పోలీసుల అదుపులో ఇంటి చోరీలు, హాత్ సఫాయి, బాబాగిరి, దోపిడీ కేసులు ఛేదన**
**రూ.4 వేల నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**




**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాజ్యోతి)** జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో టౌన్ ఇన్‌స్పెక్టర్ నరహరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం చాకచక్యంగా వ్యవహరించి పలు రాష్ట్రాల్లో నేరాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల అంతర్రాష్ట్ర నేర ముఠాను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. రాత్రింబవళ్లు నిర్వహించిన వాహన తనిఖీలు, సీసీటీవీ ఫుటేజీల విశ్లేషణ, సాంకేతిక ఆధారాలు, ఫింగర్‌ప్రింట్ ధృవీకరణ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4,000 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

### ఇంటి చోరీతో ప్రారంభమైన దర్యాప్తు

ఈ నెల 4వ తేదీన కామారెడ్డి పట్టణంలోని జయశంకర్ కాలనీకి చెందిన అజ్జన్ నిరేష్ తన కుటుంబంతో కలిసి బయటకు వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి వస్తువులను చెల్లాచెదురు చేసి టీవీ సమీపంలో ఉంచిన రూ.2,000 నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో తెల్లవారుజామున అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వేలిముద్రలను పరిశీలించగా పాత నేరచరిత్ర ఉన్నట్లు తేలింది. అనంతరం విచారణలో కామారెడ్డిలో జరిగిన ఇంటి చోరీతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో నేరాలకు పాల్పడాలని యత్నించినట్లు నిందితులు అంగీకరించారు.

### హాత్ సఫాయి నుంచి దోపిడీల వరకు.. ఇదే నేర విధానం

విచారణలో నిందితులు అంతర్రాష్ట్ర ముఠాగా ఏర్పడి తెలంగాణ, మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల్లో తిరుగుతూ బ్యాంకులు, ఏటీఎంలు, బస్టాండ్లు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నట్లు తేలింది. ప్రజల దృష్టి మరల్చేందుకు "హాత్ సఫాయి", "బాబాగిరి", నకిలీ నోట్ల తనిఖీ పేరుతో మోసాలకు పాల్పడుతూ నగదు, బంగారు ఆభరణాలు అపహరించేవారని పోలీసులు తెలిపారు. రాత్రి సమయాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లలో చోరీలు చేయడం, అవసరమైతే కత్తులతో బెదిరించి దోపిడీలకు పాల్పడడం కూడా వీరి నేర విధానంగా విచారణలో వెలుగులోకి వచ్చింది.

### 80కి పైగా నేరాలకు పాల్పడిన ముఠా

విచారణలో నిందితులు జూలై 27న మహారాష్ట్ర నుంచి కామారెడ్డికి చేరుకుని రద్దీ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించినట్లు అంగీకరించారు. జూలై 28న కామారెడ్డిలోని ఎస్‌బీఐ ఇందిరానగర్ శాఖ వద్ద నగదు డ్రా చేసుకున్న వ్యక్తి నుంచి రూ.15 వేల నగదును హాత్ సఫాయి పద్ధతిలో దొంగిలించినట్లు వెల్లడించారు. అనంతరం మహారాష్ట్రలోని బల్లార్షాలో మరో దొంగతనం చేసి తిరిగి తెలంగాణకు వచ్చి నిజామాబాద్‌లో కత్తులతో బెదిరించి నగదు దోచుకోవడంతో పాటు ఆగస్టు 4న కామారెడ్డిలో ఇంటి చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ముఖ్యంగా బెంగళూరులోనే 50కి పైగా కేసులు, మొత్తం వివిధ రాష్ట్రాల్లో సుమారు 80 నేరాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

### అరెస్ట్ అయిన నిందితులు

అరెస్ట్ అయిన వారిలో మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లా కాంప్టీకి చెందిన లిమహమ్మద్ అలీ రజాక్ (40), మహమ్మద్ నాసిర్ (50), మహమ్మద్ సాదిక్ (25), మహమ్మద్ షాహిద్ రజాక్ (32)లితో పాటు పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఎస్.కె. ఫైజాన్ (19) ఉన్నారు.

### పలు రాష్ట్రాల్లో కేసులు

నిందితులపై కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్లార్షా, చంద్రపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని నారాయణగూడ, చార్మినార్, మార్కెట్, ఉప్పల్ పోలీస్ స్టేషన్లతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా చోరీ, దోపిడీ, మోసం కేసులు ఉన్నట్లు విచారణలో తేలింది.

### పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు

ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి అంతర్రాష్ట్ర నేర ముఠాను అరెస్ట్ చేసిన టౌన్ ఇన్‌స్పెక్టర్ నరహరి, ఎస్సైలు సాయి కృష్ణ, భువనేశ్వర్, పోలీసు సిబ్బంది రాజు, సంపత్, అలాగే సీసీఎస్ అధికారులు స్వామి, కిషన్తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పథంలో తడి హిప్పర్గ



**క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం**
**పరిశుభ్రత, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి**
**ప్రభుత్వ పథకాలు అర్హులకు నేరుగా అందజేత**
**ప్రజలకు చేరువగా కార్యదర్శి జ్యోతి జాదవ్ సేవలు**
**తడిహిప్పర్గ గ్రామస్తుల హర్షం**

**డోంగ్లి ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన – ప్రగతి లక్ష్యంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ చురుగ్గా పనిచేస్తున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చేసేందుకు కార్యదర్శి నిరంతరం కృషి చేస్తున్నారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం

గ్రామంలో సమస్య వచ్చినా వెంటనే కార్యదర్శి దృష్టికి తీసుకెళు న్నామని, కార్యదర్శి స్పందించి వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నారు. అధికారిక విధానాలతో పాటు మానవతా దృక్పథంతో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

### పరిశుభ్రతకు ప్రాధాన్యత

గ్రామంలో మురికి కాలువల శుభ్రత, రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, ప్రతిరోజూ పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తున్నారు. తాగునీటి సమస్య రాకుండా సరఫరాను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు. దీంతో గ్రామం పరిశుభ్రంగా, స్వచ్ఛంగా కనిపిస్తోందని గ్రామస్తులు అన్నారు.

### ప్రభుత్వ పథకాల అమలు

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు ఎలాంటి వివక్ష లేకుండా అందేలా కార్యదర్శి నిబద్ధతతో పనిచేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

### నీతి, నిజాయితీకి మారుపేరు

ఉద్యోగంలో సమయపాలన పాటిస్తూ, నీతి నిజాయితీతో, పారదర్శకంగా పనిచేస్తున్నారని గ్రామస్తులు పలువురు కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్యదర్శి సేవలను గ్రామ ప్రజలు అభినందించారు. ఇలాంటి అధికారులు ఉండటమే గ్రామానికి నిజమైన అభివృద్ధికి సంకేతమని పేర్కొన్నారు.

## స్టేడియం నుంచి 2 నుంచి 3 కోట్ల లీటర్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భూగర్భ జలాల వినియోగాన్ని తగ్గించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేడియంలో వర్షపు నీటిని సేకరించి శుద్ధి చేసే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)కి తెలిపింది. ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రతి ఏడాది 2 నుంచి 3 కోట్ల లీటర్ల వరకు వర్షపు నీటిని సేకరించి వినియోగించే అవకాశం ఉందని వెల్లడించింది. పిచ్ నిర్వహణ కోసం భూగర్భ జలాలను అధికంగా వినియోగిస్తున్నారంటూ దాఖలైన కేసులో భాగంగా హెచ్‌సీఏ జూలై 2న ఎన్‌జీటీకి స్టేటస్ రిపోర్ట్ సమర్పించింది. కొత్త రైన్‌వాటర్ హార్వెస్టింగ్, ఫిల్ట్రేషన్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకుని పనులు పూర్తి చేసేందుకు కొంత గడువు ఇవ్వాలని, అప్పటి వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ట్రైబ్యునల్‌ను కోరింది. హెచ్‌సీఏ పరిశీలిస్తున్న ప్రతిపాదన ప్రకారం.. స్టేడియంలో పడే వర్షపు నీటిని సేకరించి శుద్ధి చేసి మైదానం నిర్వహణ, తోటల సాగు, ఇతర అవసరాలకు వినియోగించనున్నారు. అదనంగా భూగర్భ జలాలను రీచార్జ్ చేసే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్టేడియాన్ని వాటర్ పాజిటివ్‌గా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు హెచ్‌సీఏ తెలిపింది. వర్షపు నీటితో పాటు మురుగునీటిని శుద్ధి చేసి మైదానం, పచ్చదనం నిర్వహణ కోసం వినియోగించే అవకాశాలను కూడా హెచ్‌సీఏ పరిశీలిస్తోంది. దీంతో భూగర్భ జలాల వినియోగం మరింత తగ్గుతుందని పేర్కొంది. ప్రస్తుతం ఉప్పల్ స్టేడియంలో మొత్తం 8.2 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసే మూడు ట్యాంకులు ఉన్నాయి. గేట్ నంబర్–5 సమీపంలో 3.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఒక ట్యాంకు ప్రజా అవసరాల కోసం వినియోగిస్తుండగా, 2.2 లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో ట్యాంకును అగ్నిమాపక అత్యవసర అవసరాల కోసం కేటాయించారు. గేట్ నంబర్–3 వద్ద 2.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో ట్యాంకు సాధారణ కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్నారు. హైదర్ అలీ అనే వ్యక్తి ఎన్‌జీటీలో దాఖలు చేసిన పిటిషన్‌లో.. క్రికెట్ మైదానాల నిర్వహణ కోసం భూగర్భ జలాలను వినియోగిస్తున్నారని, బదులుగా శుద్ధి చేసిన నీరు లేదా రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వంటి ప్రత్యామ్నాయాలను ఎందుకు ఉపయోగించడం లేదని ప్రశ్నించారు. ఐపీఎల్ వంటి వాణిజ్య టోర్నీల సమయంలో కూడా భారీగా నీరు వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో 2021 నుంచే ఎన్‌జీటీ విచారణ కొనసాగుతోంది. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా హెచ్‌సీఏ సమయానికి స్టేటస్ రిపోర్ట్ సమర్పించకపోవడంతో ఈ ఏడాది జనవరిలో ట్రైబ్యునల్ రూ.5 వేల జరిమానా విధించింది. అనంతరం హెచ్‌సీఏ జరిమానా చెల్లించి,

## ఘనంగా సిపిఐ కార్యవర్గ సమావేశం




**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ హాజరై మాట్లాడుతూ...! సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో లక్షలాది మంది తో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిత్యవసర ధరలు తగ్గించడంలో విఫలమైందని కేంద్ర ప్రభుత్వము విధానాల వల్ల అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని విద్యా వ్యవస్థను మొత్తము భ్రష్టు పట్టించిందని అన్నారు. యువజన కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని వీటన్నిటి ఫలితమే నేడు ప్రజలు పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ సిద్ధమైందని అన్నారు. ధరలను పెంచి టాక్స్ ల పేరుతో ప్రజల నుండి వ్యాపారుల నుండి వసూలు చేస్తున్నారని లక్షలా కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రుడైన ఆదాని అంబానీ లకు మోడీ అమ్మేశారని దీనివల్ల నేడు అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రచారం చేస్తూ సెప్టెంబర్ న ఒకటోన తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని అదేవిధంగా ఈనెల 8వ తేదీ నుండి కామారెడ్డి జిల్లా బాన్సువాడ కేంద్రం నుండి ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు ప్రజల సమస్యల పైన ప్రచార జాత అందరు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పెరిగిన ధరలను తగ్గించాలని అదేవిధంగా వ్యవసాయరంగాన్ని కాపాడాలని అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ చట్టాలను కార్మిక చట్టాలను కుదించిన కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగానికి 12 గంటలు పని చేయించడానికి నిరసిస్తూ ప్రచార జాత. అనంతరం ఒకటవ తేదీన సెప్టెంబర్ లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, సిపిఐ కామారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శులు పి బాలరాజ్, దుబాస్ రాములు, ఎం. రాజమణి, ప్రవీణ్, ఎం. దేవయ్య, శివప్రసాద్, సంపత్ కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

--సూపర్వైజర్ పద్మ



**సదాశివనగర్, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి సరోజ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను సూపర్వైజర్ పద్మ. ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భవతులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ముందుగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. అలాగే గర్భవతులు బాలింతలు తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని ప్రతిరోజు తీసుకొని బలంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బొల్లిపల్లి సరోజ. పైడి శశిరేఖ. మంజుల దాసరి బుజ్జి కమ్మరి వాని ఎడ్ల నరసవ్వ పోతరాజు ఈదవ్వ ఆయాలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భూరీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి



-మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ యజమానులు మరియు రైతులు భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీని ద్వారా భూ సరిహద్దు వివాదాలు తగ్గి భూమిపై ఉన్న రైతులకు ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుంది కాబట్టి రైతులు ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకరించాలని కోరారు ఈ క్షేత్ర పరిశీలనలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ), గాంధారి తహసీల్దార్, సర్వే బృంద సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు క్యాసంపల్లి తాండాలో ఇల్లు కూలింది

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**కామారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 5 ప్రజా జ్యోతి** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తాండాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తాండాకు చెందిన గుగ్లోత్ సుందల్ నివాస గృహం భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. ఒక్కసారిగా ఇల్లు నేలమట్టం కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తంగా బయటకు రావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అందరికీ ఊరటనిచ్చింది. ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, ధాన్యం, దుస్తులు, ఇతర విలువైన వస్తువులు శిథిలాల కింద పడి దెబ్బతినడంతో బాధిత కుటుంబానికి గణనీయమైన ఆస్తి నష్టం వాటిల్లింది. సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. కూలిపోయిన ఇంటిని పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున అందే సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీను మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామంలో పలు ఇళ్లు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణ ఆర్థిక సహాయం, గృహ నిర్మాణానికి అవసరమైన మద్దతు అందించాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, జీపీఓ బలరాం మాట్లాడుతూ, నష్టం వివరాలను నమోదు చేసి సంబంధిత శాఖలకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో గ్రామంలోని ఇతర ప్రమాదకర ఇళ్లను కూడా గుర్తించి అవసరమైన జాగ్రత్త చర్యలు చేపడతామని వెల్లడించారు.

ఉపసర్పంచ్ సంధ్య, వార్డు సభ్యులు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా బలహీనంగా మారిన ఇళ్లలో నివసించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీను, ఉపసర్పంచ్ సంధ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, జీపీఓ బలరాం, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని గ్రామస్తులు భరోసా కల్పించారు.

# మర్కల్ లో పలు అభివృద్ధి పనులపై గ్రామసభ

**--పలు వార్డుల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు,నీటి కుండీలు నిర్మించాలని గ్రామస్తులు సూచన**



**సదాశివనగర్, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో బుధవారం సర్పంచ్ కుంటా ప్రియాంక-సుభాష్ రెడ్డి. అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పారిశుధ్యం సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఇందిరమ్మ ఇండ్ల పై చర్చ జరిగింది. పలు వార్డుల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు నీటి కుండీలు నిర్మించాలని గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. మునుముందు నిర్మించబోయే సిసి రోడ్లు లేని వార్డుల్లో నిర్మిస్తామని సర్పంచ్ గ్రామ ప్రజలకు తెలియజేశారు. సభను ఉద్దేశించి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు. మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా, వృధా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని,బోర్ వెల్ రీఛార్జ్ కూడా చేసుకోవచ్చని దీని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని గ్రామ ప్రజలకు తెలిపారు. స్థానిక ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థుల సంఖ్య 22 నుండి 90 కి చేరిందని సహకరించిన సర్పంచ్ కు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల భవనానికి సొంత ఖర్చులతో రంగులు వేయించినందుకు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మా మీద నమ్మకంతో పాఠశాలకు పంపుతున్నందుకు ప్రభుత్వం అందిస్తున్న రుచికరమైన భోజనంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఆటపాటలతో విద్యను అందిస్తున్నాం గ్రామస్తుల సహకారంతో విద్యా వాలంటీర్లను నియమించి విద్యను అందజేస్తున్నందుకు పాఠశాలకు సహకారమందిస్తున్నందుకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఊరి బడిని విడిచి బయట బడికి పంపవద్దని మరోసారి గ్రామ ప్రజలకు పాఠశాల హెడ్మాస్టర్ తెలియజేశారు. తదనంతరం వ్యవసాయ విస్తీర్ణ అధికారి లిఖిత్ రెడ్డి. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల కోసం ప్రవేశపెట్టిన ఫ్రేమ్ వర్క్ ఫర్ టిలైజర్ సేల్స్ యాప్ రేపటి నుంచి అమలు కాబోతుంది కావున రైతులందరూ ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ లో యూరియాతోపాటు డిఏపి ఇతర కాంప్లెక్స్ ఎరువులు అన్ని ఒకే యాప్ లో బుక్ చేసుకోవడానికి వీలు కల్పించడం జరిగింది యాప్ ఆధార్ కార్డు లేదా ఫార్మర్ రిజిస్టర్ ఐడి తో లాగిన్ అయి సర్వే నెంబర్లు పంట వివరాలు నమోదు చేసి రైతులు ఎరువులను బుక్ చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గోదావరి. జిపిఓ శ్రీకాంత్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో సీనియర్ రిపోర్టర్ హఠాత్మరణం



**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ సాలె ఆశన్న హఠాత్మరణం అయన కారు నడుపుతుండగా గుండెపోటు రావడంతో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన కారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్ ఎస్ డబ్ల్యూ జేఏ) రాష్ట్ర కమిటీ తరపున తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆశన్న మృతి బాధాకరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుని కోరుతూ జిల్లా జర్నలిస్టులు.


# తిమ్మాజి వాడిలో పారిశుద్ధంపై ప్రత్యేక చర్య


**--పిచ్చి మొక్కల నివారణకు మందు పిచికారి**




**సదాశివనగర్, ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తిమ్మాజివాడి గ్రామంలో గ్రామ సర్పంచ్ నందిపేట్ భవాని-సాయిలు. ఉప సర్పంచ్ జింజల్కర్ రవీందర్ రావు. పారిశుద్ధంపై ప్రత్యేక చర్య చేపట్టారు. గ్రామంలో పలు వార్డుల్లో డ్రైనేజీ కాలువలు, ఖాళీ ప్రదేశంలో పెరుగుతున్న పిచ్చి మొక్కలను అరికట్టేందుకు మందు స్ప్రే చేయించారు. దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉండకుండా పారిశుధ్యం పై గ్రామ ప్రజల అభివృద్ధికి ఆరోగ్యమే రక్షణగా భావిస్తూ పిచ్చి మొక్కలకు మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు. పాల్గొన్నారు.

# జర చూడండి సారు ఇక్కడ చీకట్లో ఉన్నాం




**డోంగ్లి ఆగస్టు 05 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలోని దళితవాడలో వీధి దీపాలు వెలుగక అంధకారంతో ఇబ్బందులు పడుతున్నారు సుమారు రెండు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని, రాత్రి వేలల్లో రాకపోకలకు ఇబ్బందుపడుతున్నామన్నారు. మురికి కాల్వలు సీసీ రోడ్లు లు లేక వర్షం పడితే రహదారులు బురదమయంగా మారుతున్నాయని,చీ కట్లో జారీ పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీధీ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# రేషన్ షాప్ నిర్వహణ ఆదర్శం.. కిష్టాపూర్ డీలర్ విఠల్‌కు అధికారుల ప్రశంసలు

**ఆకస్మిక తనిఖీలో సంతృప్తి వ్యక్తం చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ బాలయ్య -- పారదర్శక సేవలపై అభినందనలు**



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 5:** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలోని రేషన్ షాప్ నంబర్--14ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రేషన్ బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ రికార్డులు, ఈ-పాస్ యంత్రం పనితీరు, లబ్ధిదారులకు సరుకుల పంపిణీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం రేషన్ షాప్ నిర్వహణపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ బాలయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. డీలర్ విఠల్ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తున్నారని, లబ్ధిదారులకు సమయానికి నాణ్యమైన సరుకులు అందిస్తున్నారని ప్రశంసించారు. స్టాక్ నిర్వహణ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు కనిపించలేదని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో డీలర్ విఠల్ స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని బాలయ్య తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇలాంటి సేవా దృక్పథం ఇతర రేషన్ డీలర్లకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కూడా డీలర్ విఠల్ సేవలను కొనియాడారు. ప్రతి నెలా సమయానికి రేషన్ సరుకులు అందిస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రేషన్ షాప్ నిర్వహణ సాగుతుండటంతో గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

మంచి పనితీరుకు అధికారుల నుంచి ప్రశంసలు దక్కడం కిష్టాపూర్ గ్రామానికి గర్వకారణమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. డీలర్ విఠల్ సేవాభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందడం అభినందనీయమని వారు అన్నారు.

# బట్టలు కుట్టడానికి దరఖాస్తుల స్వీకరణ

**-- ఈ నెల 7 చివరి గడువు**

**-- కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులకు బట్టలు కొట్టేందుకు ఆసక్తిగల టైలర్ల నుండి, సంస్థల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ తెలిపారు. గాంధారి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మోడల్ లో విద్యార్థిని విద్యార్థులకు స్టిచ్చింగ్ క్లాత్ సిద్ధంగా ఉందని, ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు నిబంధనల ప్రకారం ఈనెల 7 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గాంధారి మండల కేంద్రంలోని గురుకులంలో ఈ నెల నుండి 5 నుండి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు.

## ఆర్టీసీ కొత్తగా 3 నుంచి 5 బస్ డిపోలు

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతుండటంతో ఆర్టీసీ కొత్తగా 3 నుంచి 5 బస్ డిపోల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. డిసెంబరు నాటికి ప్రస్తుతమున్న 26 డిపోల సంఖ్యను 31కి పెంచేందుకు ముషీరాబాద్‌లో హైదరాబాద్-3, నాగారం రోడ్డులో జవహర్‌నగర్ డిపోలతో పాటు మూతబడిన రాణిగంజ్-2 డిపోను పునఃప్రారంభించనున్నారు. స్థల కేటాయింపుపై రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను కోరారు. నగరంలో ప్రస్తుతం 493 ఈవీ బస్సులు నడుస్తుండగా.. అన్ని డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం, మరోవైపు నగర శివారు ప్రాంతాలు వేగంగా విస్తరిస్తుండటంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్ డిపోలను అందుబాటులోకి తేనుంది. సంస్థ అవసరాలు, భవిష్యత్తు రవాణా ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని నగరంలో కొత్తగా 3 నుంచి 5 వరకు బస్ డిపోలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ముందస్తుగా ముషీరాబాద్‌లోని 5 ఎకరాల స్థలంలో హైదరాబాద్-3 డిపోను, నాగారం రోడ్డులోని 5 ఎకరాల విస్తీర్ణంలో జవహర్‌నగర్ డిపోను ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వీటితో పాటు గతంలో రకరకాల కారణాలతో మూతబడిన రాణిగంజ్-2 డిపోను పునరుద్ధరించి, ఆధునిక వసతులతో రీ-మోడిఫికేషన్ చేసి త్వరలోనే పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 26 బస్ డిపోలు కొనసాగుతుండగా.. ఈ ఏడాది డిసెంబరు నాటికి వీటి సంఖ్యను 31కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో కొత్త డిపోల ఏర్పాటుకు తగిన స్థలాలు కేటాయించాలని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను ఆర్టీసీ అధికారులు కోరారు. శివారు ప్రాంతాల్లో డిపోలు అందుబాటులోకి వస్తే నగర శివార్ల ప్రజలకు ప్రజారవాణా మరింత సులభతరం కానుంది.ప్రస్తుతం గ్రేటర్ ఆర్టీసీ ప్రతినిత్యం సుమారు 2800 బస్సులను నడుపుతుండగా.. వాటిలో 493 ఎలక్ట్రిక్ బస్సులు సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతం హయత్ నగర్-2 డిపో నుంచి 98, హెచ్‌సీయూ డిపో నుంచి 101, కూకట్‌పల్లి డిపో నుంచి 20, మియాపూర్-2 డిపో నుంచి 100, కంటోన్మెంట్ డిపో నుంచి 80, రాణిగంజ్ డిపో నుంచి 75 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.

# గిరిజన గురుకులాల్లో పార్ట్ టైం అధ్యాపకుల నియామకం

**-- ఈనెల 7 చివరి గడువు**

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకులాల్లోని ఉపాధ్యాయ పోస్టులను పూర్తి తాత్కాలిక పద్ధతిన భర్తీ చేసేందుకు ఈనెల 7వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుండి కామారెడ్డి గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకులంలో జేఎల్ - వృక్ష శాస్త్రం (01), పీజీటీ - గణితశాస్త్రం, పీజీటీ - ఫిజిక్స్ (01), పీజీటీ - జీవ శాస్త్రం (01), టీజీటీ - ఆంగ్లం (02), టీజీటీ - ఫిజిక్స్ (01), హన్మాజీపేట (దుర్కి) బాలికల గురుకులంలో జేఎల్ ఫిజిక్స్ (01), రసాయనన శాస్త్రం (01), పీజీటీ - గణితం (02), ఫిజిక్స్ (01), టీజీటీ - తెలుగు (01), టీజీటీ - ఆంగ్లం (02), ఫిజిక్స్ (01), సోషల్ (01), ఆర్ట్ క్రాఫ్ట్ (01), ఫిజికల్ డైరెక్టర్ (01), నాగిరెడ్డిపేట (కామారెడ్డి - సరంపల్లి) టీజీటీ - సోషల్ (01), బాన్సువాడ (నసురుల్లాబాద్) ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ (01), కామారెడ్డి డిగ్రీ కళాశాల (పురుషుల)లో డీఎల్ - ఇంగ్లీష్ (01) ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ తో పాటు బీఈడీ, టెట్ పూర్తి చేసి ఉండాలన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు సంబంధిత విభాగంలో పీజీతోపాటు నెట్ లేదా సెట్ ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. పీహెచ్ డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పోస్టుల సంఖ్యలో హెచ్చుతగ్గులు ఉండవచ్చని పేర్కొన్నారు. మహిళా కళాశాలలో మహిళలకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.

# శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణ

-- బూరుగుపల్లి ఆదర్శ గ్రామం
-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** జిల్లాలో స్వచ్ఛత, పారిశుధ్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. ఇటీవల బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన సందర్భంగా ఇచ్చిన సూచనలు, ప్రోత్సాహంతో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి వినూత్న కార్యక్రమాలను చేపట్టి శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణలో ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోనే తొలిసారిగా, రాష్ట్రంలోనూ అరుదైన కార్యక్రమంగా బూరుగుపల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి నాలుగు రంగుల చెత్త బుట్టలను పంపిణీ చేసి వ్యర్థాలను మూలస్థాయిలోనే వర్గీకరించే విధానాన్ని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. వ్యర్థాల వర్గీకరణను ప్రతి కుటుంబం తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆకుపచ్చ రంగు బుట్టలో తడి వ్యర్థాలు, నీలం రంగు బుట్టలో పొడి వ్యర్థాలు, ఎరుపు రంగు బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నలుపు రంగు బుట్టలో ప్రమాదకర వ్యర్థాలను వేయడం ద్వారా శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, వ్యర్థాల వర్గీకరణ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా ఈ అలవాటును నేర్పించాలని సూచించారు. విద్యార్థులు సులభంగా గుర్తుంచుకునేలా అధికారులు ఈ నినాదాన్ని వివరించారు:
ఆకుపచ్చ -- తడి చెత్తకునీలం -- పొడి చెత్తకుఎరుపు -- శానిటరీ చెత్తకునలుపు -- ప్రమాదకర చెత్తకు గ్రామ ప్రజలు తప్పనిసరిగా వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీకి అందించాలని, నిబంధనలు పాటించని వారిపై గ్రామ పంచాయతీ చట్టాల ప్రకారం చర్యలు, జరిమానాలు విధించబడతాయని అధికారులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సూచనలు, ప్రోత్సాహంతో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం బూరుగుపల్లిని శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగుగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలందరూ భాగస్వాములై గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలో అందించాలి

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** జిల్లా కామారెడ్డి విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను సకాలంలో అందించాలి. ప్రభుత్వ, సంక్షేమ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను సకాలంలో కుట్టించి పాఠశాలల వారీగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలో యూనిఫాంల కటింగ్ మరియు స్టిచింగ్,పై గాంధారి మండలంలోని యూనిఫాం కటింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ మహిళా టైలర్లతో నేరుగా మాట్లాడి, యూనిఫాంల కటింగ్ ప్రక్రియ, పనిలో ఎదురవుతున్న ఇబ్బందులు, వస్త్రాల లభ్యత, కొలతల ప్రకారం కటింగ్, రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా టైలర్లను అభినందిస్తూ, వారి ద్వారా నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా ప్రతి విద్యార్థికి సరైన కొలతలతో యూనిఫాంలను కుట్టించి, నిర్ణీత గడువులోగా పాఠశాలల వారీగా పంపిణీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మహిళా టైలర్లకు ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో యూనిఫాంల పంపిణీ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో యూనిఫాంల మొదటి జత పంపిణీ పూర్తయినందుకు సంబంధిత అధికారులను అభినందించారు. మిగిలిన ప్రభుత్వ, సంక్షేమ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న యూనిఫాంల స్టిచింగ్ పంపిణీని వేగవంతం చేసి ప్రతి విద్యార్థికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
జిల్లాలో మొత్తం 959 విద్యాసంస్థలు/పాఠశాలలు, హాస్టళ్లలో 89,279 మంది విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన యూనిఫాంలు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్,ఎల్లారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి, డీపీఎం, ఏపిఎం, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్వాప్నిక వేగుచుక్క'గద్దర్'

-- ఆగస్టు 6 గద్దర్ మూడవ వర్ధంతి
-- జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)** గద్దర్ అనే మారు పేరుతో ప్రాచుర్యం పొందిన 'గుమ్మడి విఠల్ రావు' అనే ఒక సామాన్యమైన మానవుడు మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలోని అంటరాని దళిత కుటుంబంలో గుమ్మడి లచ్చుమమ్మ, గుమ్మడి శేషయ్య అనే దంపతులకు 1948, జనవరి 31 నాడు జన్మించారు. విఠల్ ఆరోయేట వచ్చే వరకు మట్టి వాసనలు గుబాలించే పల్లె పదాలు మరియు జానపద పాటలు బాగా పాడే తల్లి లచ్చుమమ్మని చూసి జానపద బాణీలను బాగా అనుకరించారు. అంబేద్కర్ ప్రబోధించిన ఆత్మగౌరవ, సామాజిక మరియు న్యాయ పోరాటాలతో తండ్రి శేషయ్య తీవ్రంగా ప్రభావితులైన తీరు విఠల్ ని ఎంతగానో ఆకర్షింపజేసింది.

**విఠల్ పాఠశాల జీవితం..!**

'బతుకే ఒక పోరాటం' అనే విధంగా సాగింది. తూప్రాన్ తాలుకాలో హెచ్.ఎస్.సి పాసైన తొలి దళిత విద్యార్థిగా విఠల్ పేరు పొందారు. తర్వాత సైఫాబాద్ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో పి.యు.సి ( ఎం.పి.సి) లో 77 శాతం మార్కులతో డిస్టింక్షన్ ని సాధించారు. 1968 లో ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజ్ లో సీటు సాధించి సరికొత్త చరిత్రని సృష్టించారు. అయితే ఆర్థికపరమైన సమస్యల కారణంగా ఆయన ఆ ఇంజనీరింగ్ కోర్స్ ని మధ్యలోనే వదిలేసి ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖలో 'కుటుంబ నియంత్రణ పథకం'లో భాగంగా బుర్రకథలు చెప్పారు. అలా ప్రభుత్వం 75 రూపాయలు ఇస్తే బుర్రకథ దళ సభ్యులందరూ సమానంగా పంచుకునేవారు.

**వందలాది సార్లు చెప్పిన అంబేద్కర్ బుర్రకథ..!**

అల్లూరి సీతారామరాజు బుర్రకథలు విఠల్ భావాలకు దారి చూపాయి. ఈ క్రమంలోనే ఆయనకి 'ఆర్ట్స్ లవర్స్' అనే ప్రగతిశీల సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు బి.నరసింగరావు కళా సాన్నిహిత్యం లభించడంతో ఆయన 1970 లో ఆ ఆర్ట్ లవర్స్ సంస్థలో చేరారు. ఆ ఆర్ట్ లవర్స్ లో ఒక సందర్భంలో వచ్చిన కళ ఎవరి కోసం ? అనే చర్చ ఫలితంగా 'కళ ప్రజల కోసం' అనే అంతిమ సమాధానం విఠల్ ని ఎంతగానో ప్రభావితం చేసింది. 'ప్రజలను జాగృతం చేసే కళకు అంకితమవ్వాలి' అని నిర్దేశించుకున్న విఠల్ తన పాటల బాణీలను ప్రజల కోసం రూపొందించాడు. క్రమంగా గుమ్మడి విఠల్ 'గద్దర్'గా పరిణామం చెందారు.

**నక్సల్బరీ విప్లవ పోరాటాలు....!**

శ్రీకాకుళ పోరాటాలు నిర్వహిస్తున్న సమసమాజ పోరాటాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభ్యుదయ ఉద్యమాలు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చైతన్యం, చైనాలో జరుగుతున్న సాంస్కృతిక విప్లవం చైతన్యం, జాతీయంగాను, అంతర్జాతీయంగాను సోషలిస్ట్ శిబిరాలు ఏర్పడడం మొదలైన సంఘటనలు అన్ని గద్దర్ ని విప్లవోద్యమం వైపు పయనింపజేయడానికి దోహదపడ్డాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలు లవర్స్ సంస్థని క్రమంగా 'జనానాట్యమండలి'గా రూపొందించాయి. అలా జనానాట్యమండలి వెలుగులో గద్దర్ అంబేద్కరిజం నుండి క్రమంగా 'మార్క్సిజం- లెనినిజం- మావో ఆలోచనా విధానం' దిశగా పరివర్తన చెందారు. అలా గద్దర్ 1973 నుండి పాటలు రాస్తూ జననాట్యమండలికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**గద్దర్ 1975 లో..!**

సికింద్రాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లిలో గల కెనరా బ్యాంక్ లో ఉద్యోగంలో చేరి 1992 లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీ నిర్ణయం మేరకు ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తికాలపు జనానాట్యమండలి సభ్యుడిగా కొనసాగారు. 1985-89 వరకు పూర్తిగా ఆట- పాట- మాట బంద్ కావడంతో జననాట్యమండలి బహిరంగంగా పనిచేయని విషమ పరిస్థితులు తలెత్తడంతో గద్దర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1990, ఫిబ్రవరి 18 వ తేదీన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంతో గద్దర్ తిరిగి బహిరంగ జీవితంలోకి ప్రవేశించారు.

**పీపుల్స్ వార్ పార్టీ 1995 లో గద్దర్ ని...!**

పార్టీ నుండి బహిష్కరించింది. కాని తర్వాతి క్రమంలోపార్టీ ముందుకు పోవడంలో గొప్ప పాత్ర వహించి అవగాహనను సవరించుకొని తాను ఆలోచనా విధానాన్ని మార్చుకున్నానని ఆయన పేర్కొనడంతో పీపుల్స్ వార్ పార్టీ ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకుంది.

**ప్రత్యేక తెలంగాణ ఉద్యమం...!**

1995 లో ఊపందుకోవడంతో గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఆవశ్యకతను తెలియజేస్తూ పాలకుల దోపిడీ, దౌర్జన్యాలను, అణచివేతలు మరియు తెలంగాణ వనరులు మొదలైన వాటి గురించి పాటలు రాసి పాడారు. అన్ని మార్క్సిస్ట్ - లెనినిస్ట్ పార్టీలు తెలంగాణను వ్యతిరేకించినప్పుడు ఒకే ఒక్క పీపుల్స్ వార్ పార్టీ తెలంగాణను సమర్థించినప్పుడు ఆయన ఆ పీపుల్స్ వార్ పార్టీ వాయిస్ ద్వారా 'ప్రత్యేక తెలంగాణ' ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు.

**మృతదేహాల స్వాధీన కమిటీ..!**

కన్వీనర్ గద్దర్ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ఒక దశలో 'పాడెపై పడుకొని మృతదేహాలను అప్పగించేదాకా కదిలేది లేదు' అని పేర్కొనడం గమనార్హం. 'ఎన్ కౌంటర్ లు అన్నీ రాజకీయ హత్య'లే అనే స్థాయికి గద్దర్ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లారు. అమరవీరుల బంధుమిత్రుల కమిటీ లేని కాలంలో గద్దర్ అమరవీరుల కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచారు. న్యాయవాదులు కోర్టులలో పోరాటం చేస్తే గద్దర్ బూటకపు ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా ఉద్యమించి విజయం సాధించారు.

**అగంతకులు 1997, ఏప్రిల్ 6 నాడు..!**

గద్దర్ పై కాల్పులు జరపడంతో ఆయన తృటిలో తప్పించుకొని మృత్యువుని జయించి తనపై జరిగిన దాడికి ఏమాత్రం వెనుకంజ వేయకుండా విప్లవోద్యమంలో మరింతగా మమేకమై ముందుకు సాగారు. 1998 లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా గద్దర్ ఎన్నుకోబడ్డారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నక్సలైట్ పార్టీల..!**

మధ్య జరిగిన శాంతి చర్చలలో గద్దర్ తనవంతు పాత్రని నిర్వహించారు. 2004 చివరి నుండి గద్దర్ తెలంగాణ సాంస్కృతిక ఉద్యమంలో మమేకమై 'ధూమ్ ధామ్'కి గైడెన్స్ అందించారు. 2007 లో గద్దర్ గౌరవ అధ్యక్షులుగా 'తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య'ఆవిర్భవించింది. 2007, ఫిబ్రవరి 2 నాడు గద్దర్ హైదరాబాద్ లోని అసెంబ్లీ అమరవీరుల స్మారక స్థూపం నుండి 'శాంతియాత్ర'ని ప్రారంభించి రాజకీయ నాయకుల శాంతి యాత్రల కన్నా భిన్నంగా అన్ని వర్గాల ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒకే వేదిక మీదికి తీసుకురావడంలో ఆయన సఫలీకృతం అయ్యారు.

**కుల పోరాటం వర్గ పోరాటంలో భాగం..!**

అని విశ్వసించి మార్క్సిస్ట్- లెనినిస్ట్ - మావో సిద్ధాంతాల తాత్విక దృక్కోణాలతో పురోగమించిన గద్దర్ తాను చైర్మన్ గాను 2010, అక్టోబర్ 9 నాడు హైదరాబాద్ లో 'తెలంగాణ ప్రజా ఫ్రంట్' ఆవిర్భవించింది. ఆ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావం నాడే 'ఉద్యమాలు కాదు. ఎన్నికలు కూడా ఉండాలి' అని పేర్కొంటూ ఒక విప్లవ పార్టీ ఫ్రంట్ ని చీల్చాలి అని కుట్ర చేసినను గద్దర్ వాటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగారు. 'ఉద్యమాల ద్వారానే తెలంగాణ వస్తుంది' అనే గీటురాయికి ఆయన నాయకత్వం వహించి మొత్తం నక్సలైట్ ఉద్యమంలో తిరిగిన దానికంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొన్ని లక్షల కిలోమీటర్లు తిరిగి ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను చైతన్యవంతులను చేశారు.

**ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక...!**

గద్దర్ సామాజిక తెలంగాణ సాధన కోసం ఉద్యమించారు. కాలక్రమంలో ఆయన ప్రజాస్వామ్య బాటలో అడుగులు వేసి ఓటు హక్కుని నమోదు చేసుకున్నారు. ఆయన రాజకీయ పార్టీ స్థాపనలో భాగంగా రిజిస్ట్రేషన్ కోసం ఎన్నికల కమీషన్ కి దరఖాస్తుని సమర్పించారు. తదనాంతర కాలంలో ఆయన ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి 2023 ఆగస్టు 6 నాడు అమరుడు కావడం విషాదకరం. ఆయన మరణం సాహిత్య, సాంస్కృతిక రంగాలకు మరియు పీడిత ప్రజానీకానికి తీరని లోటుని కలిగిస్తూనే ఉంది. నేడు గద్దర్ భౌతికంగా లేకున్ననూ ఆయన తన పాటల ద్వారా ప్రతినిత్యం పల్లవిస్తూనే ఉన్నారు. 'బతుకే ఒక పోరాటం' అని నినదించి సమసమాజ స్థాపన కోసం అనుక్షణం ఉద్యమించిన గద్దర్ అశేష జనం గుండె చప్పుళ్లలో ప్రతిధ్వనిస్తూ 'సమసమాజ స్వాప్నిక వేగుచుక్క'గా ప్రభవిస్తూనే ఉంటారు.

# టీ కాంగ్రెస్‌లో పట్టభద్రుల ఎన్నికల వేడి

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయం ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న కీలకమైన ఎన్నికలు కావడం, విద్యావంతులు, ఉద్యోగుల నాడిని ప్రతిబింబించే పోరు కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇటీవల జరిగిన పార్టీ కోర్ కమిటీ సమావేశంలోనూ ఎమ్మెల్సీ ఎన్నికల సమరసన్నాహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏదేమైనా రెండు స్థానాల్లోనూ గెలిచి తీరాల్సిందేనని, విజయం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పార్టీ అధిష్టానం ముఖ్యనేతలకు స్పష్టమైన టార్గెట్ నిర్దేశించింది.అధికార పార్టీ తరఫున రేసులో నిలిచి ఎమ్మెల్సీగా సభలో అడుగుపెట్టేందుకు సీనియర్లు, యువ నేతలు తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. పోటీకి దిగేందుకు ఆశావహుల సంఖ్య భారీగా ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానానికి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. మహబూబ్‌నగర్ ? హైదరాబాద్ ? రంగారెడ్డి పట్టభద్రుల స్థానానికి ఆశావహులు భారీగా ఉన్నారు. ఇక రాజధాని నగరం పరిధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ ? హైదరాబాద్ ? రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్‌లో గట్టి పోటీ నెలకొంది. ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాల్లో పట్టున్న పలువురు ముఖ్య నేతలు తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధిగా గుర్తింపు ఉన్న హర్ష వర్ధన్ రెడ్డి విద్యావంతుల మద్దతు తనకే ఉందనే ధీమాతో ఉన్నారు. సామ రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ గా పార్టీ వాణిని బలంగా వినిపిస్తున్నారు. ఆయన టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. టీ శాట్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న శివసేనా రెడ్డి యువత, విద్యావంతులలో మంచి గుర్తింపు పొందారు. ఇక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ రెడ్డి యువజన విభాగానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ రేసులో ముందంజలో ఉన్నారు. వీళ్లతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు గౌరీ సతీష్ తో పాటు మన్నే జీవన్ రెడ్డి కూడా టికెట్ రేసులో ఉన్నట్లు ప్రచారం



సాగుతోంది.కాంగ్రెస్‌కు పట్టున్న ప్రాంతంగా భావించే నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల స్థానానికి డిమాండ్ ఊహించని స్థాయిలో ఉంది. పార్టీలోని కీలక సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు ఎక్కువమంది ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఇక్కడ టికెట్ దక్కించుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి పేరు ఈ స్థానం నుంచి ప్రముఖంగా వినిపిస్తోంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యమ నేతగా పేరుపొందిన చనగాని దయాకర్ సైతం విద్యార్థి, నిరుద్యోగ వర్గాల మద్దతు తనకే ఉందంటూ పోటీలో నిలిచారు. స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఇందిర కూడా ఈ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు.కోర్ కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించిన అనంతరం, విజయావకాశాలు ఉన్న నేతలనే బరిలోకి దించాలని హైకమాండ్ సూచించింది. సామాజిక సమీకరణాలు, క్షేత్రస్థాయి సమీకరణాలు, ఉద్యమ నేపథ్యం, అలాగే పట్టభద్రులలో ఉన్న ప్రజాదరణ ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుల నిర్ణయంపైనే ప్రస్తుతం ఈ ఆశావహుల జాతకాలు ఆధారపడి ఉన్నాయి. ఎవరికి ఎమ్మెల్సీ టికెట్ వరిస్తుంది? అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తున్న ప్రధాన అంశం!

# వరుణ్ తేజ్ ఈసారి హిట్ కొట్టాల్సిందే



మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా, రితికా నాయక్‌తో కలిసి నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు. ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో ఈసారి కొరియన్ కనకరాజు సినిమా అత్యంత కీలకంగా మారింది. వరుసగా వచ్చిన ఫ్లాపుల కారణంగా అతడి మార్కెట్ బాగా పడిపోయింది. మట్కా, ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున వంటి సినిమాలు ఒక్కదాన్ని మించి ఇంకోటి ఫ్లాప్ కావడంతో వరుణ్ మార్కెట్ దెబ్బతింది. ఈ విషయాన్ని వరుణ్ తేజ్ స్వయంగా అంగీకరించాడు. అవన్నీ తనకు అనుభవాలుగా మిగిలాయని చెప్పాడు. ఇప్పుడు మాత్రం పరిస్థితులు కొంతవరకు అనుకూలంగా ఉన్నాయి. కొరియన్ కనకరాజు టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. దాంతో పాటు యూనిట్ చేసిన ప్రచారం ప్రేక్షకులకు విస్తృతంగా చేరింది. విడుదలకు ముందే సినిమాకు బజ్ రావడం కొంత వరకు వరుణ్ తేజ్‌కు అదృష్టమనే చెప్పాలి. ఈ సినిమా దర్శకుడికి కూడా ఇటీవల కాలంలో చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేకపోవడంతో ఈ సినిమా విజయం అతనికి అత్యవసరం. ఇక ఈ చిత్ర హీరోయిన్ రితికా నాయక్ ఇప్పటికే హిట్‌ల మీద ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రధానంగా హీరో–దర్శకుడి భవిష్యత్తును నిర్ణయించనుంది. వరుణ్ తేజ్ కు ఈసారి హిట్ తప్పనిసరి. బజ్, ప్రచారం, అంచనాలు అన్నీ కలిసొచ్చాయి. ఇప్పుడు ప్రేక్షకుల తీర్పే కీలకం. ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరియా బ్యాక్ డ్రాప్‌లో హారర్ యాక్షన్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. వరుణ్ ఇందులో రెండు డిఫరెంట్ పాత్రల్లో నటించాడు.

## నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో‘ఫౌజీ’





అగ్ర కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం ‘స్పిరిట్’ ‘ఫౌజీ’ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఇటలీ విహారయాత్ర నుంచి తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్‌లో జరుగుతున్న ‘ఫౌజీ’ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. డిసెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఈ సినిమా షూట్‌ను పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభాస్ ఉన్నారట. అందుకోసం ఆగస్ట్ నెల మొత్తాన్ని ఈ సినిమాకే కేటాయించారని తెలిసింది. తాజా షెడ్యూల్ నాన్‌స్టాప్‌గా జరుగుతుందని, ప్రభాస్‌పై కొన్ని యాక్షన్ ఘట్టాలతో పాటు కీలక సన్నివేశాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు ఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ని క్రియేట్ చేశాయి. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన–దర్శకత్వం: హను రాఘవపూడి.

## కార్తి జోడీగా?

ప్రస్తుతం తమిళనాడు రాజకీయ పరిణామాలకు కథానాయిక త్రిష కేంద్రబిందువుగా మారింది. మరోవైపు ఆమె రాజకీయాల్లోకి రావాలంటూ అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నది. అయితే ఈ విషయాలేవీ పట్టించుకోకుండా కొత్త సినిమా సన్నాహాల్లో త్రిష బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం కార్తి జోడీగా ఈ భామ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిసింది. మోహన్‌రాజా దర్శకత్వంలో కార్తి కొత్త చిత్రాన్ని ఇటీవలే ప్రకటించారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం నయనతార, త్రిష పేర్లను ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నయనతార ప్రస్తు తం వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఆమె డేట్స్ సర్దుబాటు అయ్యే అవకాశాలు లేవని అంటున్నారు. దాంతో ఈ సినిమాలో త్రిష ను నాయికగా ఖరారు చేయబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్న ది. ‘పొన్నియన్ సెల్వ న్’ చిత్రంలో కార్తి–త్రిష జోడీగా నటించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది.






## అజిత్ రేసింగ్ జర్నీపై డాక్యుమెంటరీ

తమిళ అగ్ర హీరో అజిత్‌కు మోటార్‌స్పోర్ట్స్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ రేస్‌కార్ డ్రైవర్ అయిన అజిత్ ఇప్పటికే పలు అంతర్జాతీయ రేసింగ్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రేసింగ్ జర్నీని ఆవిష్కరిస్తూ ‘గ్లాడియేటర్స్’ పేరుతో రూపొందించిన తాజా డాక్యుమెంటరీ త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. బుధవారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఏ.ఎల్.విజయ్ దర్శకత్వంలో అజిత్ సతీమణి షాలిని ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. మోటార్‌స్పోర్ట్స్ ప్రయాణంలో అజిత్ ఎదుర్కొన్న సవాళ్లు, పట్టుదలతో లక్ష్యాలను ఛేదించిన సంఘటనలను ఈ డాక్యుమెంటరీలో చూపించామని, అజిత్ జీవితం తాలూకు మరో కోణాన్ని ఆవిష్కరిస్తూ స్ఫూర్తివంతంగా ఉంటుందని దర్శకుడు ఏ.ఎల్.విజయ్ పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీకి జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతాన్నందించారు. ప్రస్తుతం అజిత్ తన 64వ చిత్రంలో నటిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి ‘డేర్‌డెవిల్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967